# దేవుని పరిశుద్ధాత్మ మనలను మార్పునొందించి మేలైన స్థితికి తీసుకొని వస్తాడు

**ప్రార్థన :** "ప్రియమైన తండ్రీ, పిల్లలు నిన్ను మరింతగా తెలుసుకోవడానికి ఈ అధ్యయనాన్ని వాడుకో. నీ పరిశుద్ధాత్మ వారిని మార్పునొందించి, నడిపించేలా వారు నీకు అందుబాటులో ఉండడానికి ఈ అధ్యయనం తోడ్పడేలా చేయి."

పిల్లల అవసరాలకు మరియు స్థానిక ఆచారాలకు సరిపోయే కార్యక్రమాలను ఎన్నుకొండి.

ఈ పాఠాన్ని సిద్ధపర్చడానికి అపో.కా.6:8–15 మరియు 7:51–60లోని స్తెఫెను కథను చదవండి. దేవుని పరిశుద్ధాత్మ స్తెఫెనును క్రీస్తుకు బలమైన సాక్షిగా ఎలా నిలువబెట్టాడో, స్తెఫెను ఏం మాట్లాడాడో దానికి యూదా పెద్దలు ఎలా స్పందించారో తెలుసుకోండి.



ఈ కథను చెప్పడానికి ఒక పెద్ద అబ్బాయిని లేదా అమ్మాయిని సిద్ధపర్చండి. ఆ తర్వాత పిల్లలను క్రింది ప్రశ్నలడగండి.

- స్తెఫెను ఎటువంటి వ్యక్తి?
- స్తెఫెను విషయంలో అబద్ధ సాక్ష్యం చెప్పమని ఎందుకు కొంతమంది నాయకులు ప్రజలను ప్రేరేపించారు?
- స్తెఫెను మరణించే ముందు అతని ముఖం ఎలా ఉంది?
- కొంత మందికి స్తెఫెను అంటే ఎందుకంత కోపం?
- స్తెఫెను పలికిన చివరి మాటలేమిటి?

**అపనిందలవల్ల కలిగే బాధ :**

- తమ విషయంలో ఎవరైనా అబద్ధాలు చెప్పి, తాము చేయని దానిని చేశారని అపనింద వేసిన సందర్భాన్ని జ్ఞాపకం చేసుకోమని పిల్లలకు చెప్పండి.
- వారి మీద అపనిందలు చేసినప్పుడు ఏమనిపించిందో దానికి ప్రతిగా వారేం చేశారో పిల్లలనడగండి.

స్తెఫెను హతసాక్షిగా మారిన కథను నాటికగా ప్రదర్శించండి. ముందుగా సిద్ధం చేసుకొని ఆరాధన సమయంలో పెద్దల ముందు దానిని ప్రదర్శించాలి. పెద్దపిల్లలు సౌలు, స్తెఫెను పాత్రలు ధరిస్తే, చిన్న పిల్లలు జనసమూహంలో ప్రజల పాత్ర ధరించాలి.

**సౌలు :** నేను అపొస్తలుడనైన పౌలును. నేను క్రీస్తు నెరుగక ముందు చూసిన ఒక సంఘటనను గూర్చి చెప్పాలను కొంటున్నాను. అప్పుడు నేను సౌలు అని పిలువబడేవాన్ని. అని చెప్పి అపో.కా.6:8 నుండి 11 వచనాల వరకు చదవాలి.

**స్తెఫెను :** ఒక ప్రక్కగా నిలబడి ఉండాలి.

**ప్రజలలో ఒక వ్యక్తి :** (స్తెఫెను వైపు వేలెత్తి చూపిస్తూ) స్తెఫెను మోషేకు మరియు దేవునికి వ్యతిరేకంగా దేవదూషణ చేయడం మేము విన్నాం"

**సౌలు :** అపో.కా.6:12 నుండి 13వ వచనం మొదటి భాగం వరకు చదవాలి.

**రెండవ వ్యక్తి :** అపో.కా.6:13–14లోని ఫిర్యాదును గట్టిగా అరవాలి.

**సౌలు :** అపో.కా.6:15 మరియు 7:1 చదవాలి.

**స్తెఫెను :** అపో.కా.7:2–3లో స్తెఫెను పలికిన మాటలు పలకాలి.

**సౌలు :** స్తెఫెను ఇశ్రాయేలీయుల చరిత్రను క్లుప్తంగా సమీక్షించాడు.

**స్తెఫెను :** అపో.కా.7:51–52 చదవాలి.

**సౌలు :** అపో.కా.7:54–55 చదవాలి.

**స్తెఫెను :** అపో.కా.7:56లో స్తెఫెను పలికిన మాటలు గట్టిగా చెప్పాలి.

**ప్రజలు లేదా నేరారోపణ చేయువారు :** పరుగెత్తుకెళ్ళి స్తెఫెనును పట్టుకొని పక్కకు ఈడ్చుకొని వెళ్ళాలి.

**సౌలు :** అపో.కా.7:57–58 చదివి దానిలోని సౌలు తానేనని చెప్పాలి.

**ప్రజలు :** స్తెఫెను మీదికి రాళ్ళు రువ్వినట్టు నటించాలి.

**స్తెఫెను :** అపో.కా.7:59–60లోని స్తెఫెను మాటలను చదవాలి.

పరిశుద్ధాత్ముడు స్తెఫెను ఏంచేడానికి సహాయపడ్డాడో తెలిపే విధంగా తాము తయారు చేసుకొన్న ప్రశ్నలను పిల్లలు పెద్దల నడగాలి. ఈ పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన ప్రశ్నలను వారు దీనికి వాడుకోవచ్చు.

**కవిత :** యెషయా 61:1–2 వచనాలను కంఠతా చెప్పడానికి పిల్లలను సిద్ధం చేయండి. వారు పెద్దల ముందు ఈ వచనాలు చెప్పవచ్చు.

"ప్రభువగు యెహోవా ఆత్మ నా మీదికి వచ్చియున్నది
దీనులకు సువర్తమానము ప్రకటించుటకు
యెహోవా నన్ను అభిషేకించెను.

నలిగిన హృదయము గలవారిని ధృఢపరచుటకును,
చెరలో నున్న వారికి విడుదలను,
బంధింపబడిన వారికి విముక్తిని ప్రకటించుటకును

యెహోవా హితవత్సరమును మన దేవుని ప్రతిదండన దినమును ప్రకటించుటకును,
దుఃఖాక్రాంతులందరిని ఓదార్చుటకును...ఆయన నన్ను పంపియున్నాడు".

పరిశుద్ధాత్ముని పనిని సోదాహరణగా వివరించండి.

- పరిశుద్ధాత్ముడేం చేశాడో సూచించడానికి పిల్లలు ఒక తెగిన గొలుసు పటం గీయాలి.
- పిల్లలు తాము గీసిన పటాలను పెద్దలకు చూపించి, పరిశుద్ధాత్ముడు దేవుని శక్తితో మనలను నింపి పాపము, దుష్టత్వం మరియు మరణభయమనే బంధకాలనుండి మనలను విడుదల చేస్తాడని ఆ పటాలు తెలియజేస్తున్నాయని వివరించాలి.



**యోహాను 20:22 కంఠస్థం చేయండి. పెద్ద పిల్లలు ఎఫెసి 1:13–14 కంఠస్థం చేయాలి.**

గలతీ 5:19–25 చదివి ఆత్మఫలాలను వివరించాలి.

శరీర క్రియలను లేదా పాపకార్యాలను వివరించి, ఆ తర్వాత పరిశుద్ధాత్ముడు ఉత్పత్తిచేసే ఆత్మఫలాలను క్రింది పట్టికలో వివరించాలి.

## శరీర కార్యాలు మరియు ఆత్మఫలాలు

| | |
|---|---|
| **శరీర కార్యాలు :** పాపం వలన ప్రజలు చేయాలనుకొనే చెడుకార్యాలు. గలతీ 5:19–21 | **ఆత్మఫలం :** మనం చేయడానికి పరిశుద్ధాత్ముడు సహాయంచేసే మంచి పనులు. గలతీ 5:22–23. |
| **అనైతిక ప్రవర్తన :** దావీదు ఇంకొకరి భార్యను కోరుకొన్నాడు. | **ప్రేమ :** దావీదు పశ్చాత్తాపపడ్డాడు దేవుని యదార్థంగా ప్రేమించాడు. 2 సమూ. 11; కీర్తన. 51. |
| **మలినం కావడం, విచ్చలవిడి తనం :** తప్పిపోయిన కుమారుని జీవిత పతనం | **సంతోషం :** అతడెప్పుడైతే పశ్చాత్తాపపడి తిరిగి వచ్చాడో అప్పుడు సంతోషాన్ని అనుభవించాడు. లూకా 15:11–32. |
| **విగ్రహారాధన, మంత్రతంత్రాలు :** ఎజ్రా యొక్క ప్రజలు వ్యర్థదేవతల ద్వారా శాంతి కలుగుతుందని ఆశించారు. | **శాంతి :** తన ప్రజలు దేవునిలో శాంతిని పొందడానికి ఎజ్రా సహాయపడ్డాడు. ఎజ్రా 9. |
| **ద్వేషం :** సౌలు విశ్వాసులను ద్వేషించి వారిని చిత్రహింసలకు గురి చేశాడు. | **సహనం :** తన పట్ల ఇతరులు అన్యాయంగా ప్రవర్తించి నప్పుడు పౌలు సహించాడు. అ॥కా॥ 9. |
| **అసూయ :** యూదా తన తమ్ముడైన యోసేపును అసూయవల్ల బానిసగా అమ్మేశాడు. | **దయ :** ఆ తర్వాత యూదా ఎంతో దయగా ప్రవర్తించాడు. ఆదికాండం 37 నుండి 44 వరకు. |
| **ఆగ్రహావేశాలు :** అగ్ని దిగివచ్చి తన శత్రువులను కాల్చివేస్తే బాగుండునని యోహాను అనుకొన్నాడు. | **మంచితనం :** కాని అదే యోహాను ఆ తర్వాత ఎంతో మంచితనం చూపించాడు. యోహాను 9:54. |
| **స్వార్థపూరిత లక్ష్యాలు :** ఏశావు జన్మహక్కును తన స్వంతం చేసుకోవడానికి యాకోబు మోసపూరిత పథకం వేశాడు. | **విశ్వాసం :** యాకోబు తన సహాయం కొరకు దేవున్ని నమ్మడం, నేర్చు కొన్నాడు ఆది.కా. 25:29–34&27–47 అధ్యాయాలు. |
| **విభేదాలు, మత్తతలు, విద్వేశాలు :** అంతియొకయలోని క్రైస్తవులు విభజించబడ్డారు. | **సాత్వికము :** అంతియొకయ క్రైస్తవులు ఐక్యతను సాధించారు. అ॥కా॥ 15. |
| **త్రాగుబోతుతనం, వ్యసనాలు :** కొరింథీయులకు ఈ సమస్య లుండేవి. | **ఆత్మనిగ్రహం :** కొరింథీయులు యేసు రక్తంచే కడగబడి పరిశుద్ధాత్మునిచే పవిత్ర పర్చబడ్డాడు. 1 కొరింథీ. 6:9–11. |

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net